# సూర్య

శనివారం 06 జనవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# సాధికార బస్సు యాత్రకు స్పందన.. నిల్

- పాదుపు మహిళలతో మ.. మా అనిపించిన వైనం
- రోడ్ షోకు.. ఆదరణ కరవు...!! - నాయకత్వం పట్ల "గిరి"లో తృప్తి జ్వాలలు





**రాపూరు, మేజర్ న్యూస్ :** సమన్వయ లోపం, ఒంటెద్దు పోకడలు, మితిమీరిన గర్వం ఆయనకు శాపంగా మారాయి. చరిత్ర కలిగిన రాజకీయ కుటుంబంనుండి వచ్చినప్పటికీ. అటు నాయకులు, ఇటు కార్యకర్తలతో సఖ్యత కరువైంది. పార్టీ శ్రేణులతో కలసి పనిచేయడం లో సరైన విధానం అవలంబించకపోవడం వల్ల ఆ నియోజకవర్గంలో అసంతృప్తి జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ఏ కార్య క్రమం తలపెట్టిన పార్టీ కేడర్ నుండి సరైన సపోర్టు ఉండడం లేదు. ఫలితంగా ఆ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతోంది. ఈ విషయం బహిరంగ రహస్యమే అయినా పార్టీ అధిష్టానం పట్టించుకోవడం లేదు. ఇదే ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది.

**- వెంకటగిరిలో ప్లాప్ షో..!!**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు వెంకటగిరి నియోజకవర్గం రాపూరు లో స్పందన కరువైంది. ముందుగా ఊహించిన విధంగా ప్రజలు పెద్దగా రారని తెలిసి పొదుపు మహిళలను సభకు తరలించారు. ముందుగా వెంకటగిరి నుండి డక్కిలి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రధాన ఆకర్షణగా సినీ హాస్యనటుడు అలీ నిలిచారు. అయినప్పటికీ ఈ ర్యాలీ చూసేందుకు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో అధికార పార్టీ విమర్శల పాలయింది.

**- నాయకత్వం పట్ల "గిరిలో.. అసంతృప్తి జ్వాలలు**

వెంకటగిరి వైకాపా ఇంచార్జ్ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి వ్యవహార శైలితో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు

మిగతా 2లో

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీకి తీవ్ర గాయాలు..

- పిఏ మృతి. - డ్రైవర్, గన్ మెన్లకి గాయాలు.



**కొడవలూరు మేజర్ న్యూస్.** కొడవలూరు మండలం రాచర్లపాడు రేగళ్ల చిలకమధ్య గురువారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా అదే ప్రమాదంలో ఉన్న ఆయన వెంకటేశ్వర్లు (42) అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు విజయవాడ నుంచి నెల్లూరుకు వస్తున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి సమీపము వచ్చేసరికి తన కారుకు ముందు వెళ్తున్న కంటైనర్ టైరు పంచర్ కావడంతో కంటైనర్ డ్రైవర్ వాహనాన్ని నిదానం చేశాడు దీంతో వెనుక వస్తున్న ఎమ్మెల్సీ కార్ డ్రైవర్ దానిని గమనించకపోవడంతో ముందు వెళ్తున్న కంటైనర్లు బలంగా ఢీకొన్నాడు దీంతో కారులో ముందు సీట్లో ఉన్న డ్రైవర్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కి కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో తీవ్ర గాయాలైనాయి ఎనక సీట్లో కూర్చొని వెంకటేశ్వర్లు ఆ వేగానికి కారు పైభాగం నుంచి వచ్చి కిందపడి తలకు బలమైన కాయ కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు అలాగే మరోవెనక సీట్లు ఉండగా అతనికి

మిగతా 2లో

# జగన్‌పాలనలో అన్నివర్గాల్లో సంతోషం

- మళ్ళీ ఆయననే ఆశీర్వదించాలి - ఎమ్మెల్యే "మేకపాటి"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమపథకాలతో అన్నివర్గాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడివో పి.ఐజాక్ ప్రవీణ్, మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో మున్సిపల్, మండలంలోని లబ్దిదారులకు నూతనంగా పెంచిన 3వేల రూపాయల పెన్షన్లపంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటప్రకారం పెన్షనర్లకు నెలవారీ పెన్షన్ మొత్తాన్ని 3వేల రూపాయలకు పెంచారని, ఇంతమొత్తం పెన్షన్ దేశంలో రెక్కడా లేదని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అనేక సంక్షేమకార్యక్రమాలు అమలుచేసిన ముఖ్యమంత్రి అన్నివర్గాలకు చేయూతనిచ్చారని ఆయన పేర్కొంటూ మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి వస్తే మరింతగా ప్రయోజనాలు చేకూరుతాయని , అందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ఆడుదాంఆంధ్రా క్రీడాకారులకు క్రికెట్‌కిట్‌లను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

మిగతా 2లో

# సంపూర్ణంగా హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు - ఏ ఒక్కరు నష్టపోకూడదని నవరత్నాలు
- ద్వైవార్షిక నగదు మంజూరు - జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ




**నెల్లూరు, కలెక్టరేట్, (మేజర్ న్యూస్) :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం లో అర్హూ లై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించగా, కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్మన్ అనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,

మిగతా 2లో

# జగన్‌పాలనలో అన్నివర్గాల్లో సంతోషం



పంపిణీ చేశారు. బట్టేపాడు,అప్పారావుపాళెం ప్రాంతాల్లో 1000ఎకరాలకు సాగునీరందించే పంటకాలువ పూడికతీత పనులకు స్వంత నిధులు 1.25లక్షల రూపాయలను విక్రమ్‌రెడ్డి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అన్నిరంగాల్లో ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు తెచ్చి అన్నివర్గాలకు ప్రయోజనం కల్పించారని, అందరికీ సంక్షేమకార్యక్రమాలు అమలుచేసి ఫలితమిచ్చారని, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కూడా నిరంతరం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో అక్కడ సగన్మోహన్‌రెడ్డిని, ఇక్కడ విక్రమ్‌రెడ్డిని ఆశీర్వదించి విజయం చేకూర్చాలని కేతా కోరారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ప్రసంగిస్తూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా

ఉండాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమపథకాలు అమలుచేసి ఆర్థిక చేయూత, వెసులుబాటు కల్పించారని, అత్యంత పారదర్శకంగా పార్టీలు,కులమతాలకతీతంగా సంక్షేమ ఫలాలంది ంచారని, నూతన సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలు ఏర్పాటు చేసి అందరికీ పాలనను చేరువ చేశారని వివరించారు. ఎమ్మెల్యే మేకపాటి అనతికాలంలోనే అశేషప్రజాదరణపొందేలా అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేస్తున్నారని, అందరూ ఈ అంశాలను గుర్తించి మళ్ళీ విక్రమ్‌రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని, జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రినిచేసేలా ఆదరించాలని డాక్టర్ చిల్లూరు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, స్థానిక సిండికేట్ రైతు సేవా సహకారు సంఘ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో కె.మధులత, ఎండివో ఐజాక్‌ప్రవీణ్, మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి,కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, తిరుపతమ్మ, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, దగ్గుమాటి శివకోటారెడ్డి, సయ్యద్ నౌషాద్ బేగమ్, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యాయాదవ్, గంధళ్ళ వేణు, సర్పంచ్‌లు మాలెపాటి సతీష్‌నాయుడు, సూరం ప్రసాద్‌రెడ్డి, పి.చంద్రశేఖర్, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వేమన బాలాజీ, తుమ్మల గంగాధర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, రహీమ్, కలామ్, అబ్దుల్లా, ధనాల రమేష్‌నాయుడు, మెప్మా ఏవో జి.మాధవి, వైకెపి ఏపిఎం వెంకమ్మ, పలువురు అధికారులు, పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కొత్తగా మంజూరు అయిన పింఛన్లు ను గూడూరు ఎమ్మెల్యే వి వరప్రసాదరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ టీడీపీ పైన, నారా చంద్రబాబు నాయుడు పైన తీవ్రంగా విమర్శలు చేశారు.ఈ కార్యక్రమం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెళ్లూరు కోటేశ్వరరెడ్డి,ఎంపీడీఓ తోట గోపి నాధ్,వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీపధకం బహుళప్రయోజనకరం




**-సద్వినియోగపరచాలి**

**-ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం బహుళప్రయోజనకరమని, ఈపథకాన్ని సద్వినియోగం అయ్యేలా ఉపాధిహామీ క్షేత్రసహాయకులు, మేట్‌లు కృషిచేయాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. గురువారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో రామస్వామిపల్లి, మహిమలూరు, పడకండ్ల, వాసిలి గ్రామాల ఉపాధిహామీపథకం ఫీల్డ్‌అసిస్టెంట్లు, మేట్‌ల శిక్షణా కార్యక్రమాన్ని ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో ఎం.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించగా అతిధిగా పాల్గొన్న ఎండివో ఐజాక్‌ప్రవీణ్ ప్రసంగించారు. ఈపథకం అటు గ్రామీణాభివృద్ధికి, ఇటు కూలల ఉపాధికి ఉపయోపడుతుందన్నారు. ప్రస్థుత సంవత్సరం ప్రధానంగా పండ్లతోటలపెంపకం, పొలాలగట్లువెంబడి మొక్కఉ పెంపకం, రైతుల పొలాలకు మట్టితోలకం, ఫారంఫాండ్స్ ఏర్పాటు, పొలాలకు గట్లువేయడం తదితర అందరికి ఉపయోగపడే పనులు ప్రోత్సహించి చేపట్టాలని ఆయన సూచించారు. పనుల నాణ్యత విషయంలో తగు సూచనలు చేశారు. మండలంలో అమృతసరోవర్ ట్యాంకులను గుర్తించి ఉపాధిహామీ పథకం ద్వారా అభివృద్ధిపరిచేలా చూడాలని ఆయన మేట్‌లకు సూచించారు. కూలీలకు 100రోజులు పని కల్పించేలా, వారికి దినసరివేతనం 272రూపాయలు తగిన కొలతలప్రకారం పనులు చేయించాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈనెల1వతేదీనుండి ఎన్‌ఎంఎంఎస్‌నందు ఫేస్‌యాప్‌ద్వారా అందరూ మేట్‌లు హాజరు పంపాలని సూచించారు. పనులుజరిగే ప్రదేశంలో కూలీలకు చట్టప్రకారం కనీససౌకర్యాలు కల్పించాలని, ప్రతిరైతు, కూలీ ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా మేట్‌లు కృషిచేయాలని ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. ఈకార్యక్రమంలో ఏపివో ఎం.శిరీషారెడ్డి, ఇ.సి జానకి, టెక్నికల్ అసిస్టెంట్లు ఆర్.వినోద్‌బాబు, రవితేజ, క్షేత్రసహాయకులు, మేట్‌లు పాల్గొన్నారు.

# తల్పాయిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని తాళాయిపాడు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం స్థానక సర్పంచ్ కుమారి కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కుమారి వీర కుమార్, మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్ట బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా కుమారి వీర కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం ఆంధ్రప్రదేష్ కు ఆదర్శం అని తెలిపారు మొట్ట మొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి,అవసరమైన వారందరికీవైద్యం అందించడం అద్భుతమైన కార్యక్రమం అన్నారు.తదుపరి మార్కెటింగ్ వైస్ చైర్మన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజేసి, మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రలకు రిఫర్ చేయడం జరుగు తుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని అందించేందుకు ఈ వినూత్న కార్య క్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిం చారన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్ప టికే వైద్యాన్ని ప్రజల వద్దకు చేర్చిన ముఖ్యమంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, 108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందించారని తెలిపారు,ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని రెండింతలుగా చేసి ప్రజలకు సేవలు చేస్తున్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జనార్ధన్ , హై స్కూల్ హెడ్మాస్టర్, పిల్లలు డాక్టర్ శ్రావణి, జనరల్ డాక్టర్ అరుణ, చెంబేడు ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# సాధికార బస్సు యాత్రకు స్పందన.. నిల్

అసంతృప్తితో రగిలిపోతున్నారు. అందరిని ఒక తాటిపై నడపాల్సిన నాయకుడు సరైన రీతిలో వ్యవహరించకపోవడం పట్ల తీవ్ర స్థాయిలో పార్టీ కేడర్ మండిపడుతోంది. ఇటీవల అనేకమంది ఆయనపై బహిరం గంగా విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. ఇప్పటికే మెజార్టీ కౌన్సిలర్లు, ఎంపీపీ, జడ్పిటిసి లతోపాటు రాజాలు, కలిమిలి రాంప్రసాద్ రెడ్డి వంటి నాయకులు రామ్ కుమార్ రెడ్డిని బహిరంగంగా వ్యతిరేకి స్తున్నారు. వీరితోపాటు ద్వితీయ ,తృతీయ శ్రేణి నాయకులు సైతం ఆయ న పట్ల గుర్రు మంటున్నారు. ఇలాంటి వాటిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా అధికమి స్తుందో.. అన్న ఆసక్తి సర్వత్ర వ్యక్తమవుతోంది.

**- అంగన్వాడీల ఆందోళన**

తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సామాజిక బస్సుయాత్ర ను అడ్డుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తికి అంగన్వాడీకార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు.

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీకి తీవ్ర గాయాలు...

కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే కొడవలూరు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ వీర ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని ఆయన డ్రైవర్ వేణు గన్మెన్ శ్రీనివాసులను హుటాహుటిన నెల్లూరు అపోలో హాస్పిటల్కు చికిత్స నిమిత్తం తరలించారు మృతి చెందిన వెంకటేశ్వర్లు మృతదేహానికి పంచనామా కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు అయితే అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని పలువురు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పరామర్శించే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సంపూర్ణంగా హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి



జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ అర్హత ఉండి ఏ ఒక్కరు కూడా సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదని, వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలని ఏడాదికి రెండుసార్లు నగదును లబ్ధిదారుల ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేస్తున్నట్లు చెప్పారు. ఏ పథకం అందని వారు కూడా అర్హత ఉంటే సచివాలయాలను సంప్రదిస్తే చాలని, వారికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు.

**జిల్లాలో 12 వేల మంది లబ్ధిదారులకు రూ. 6.06 కోట్ల లబ్ధి : జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్**

ద్వైవార్షిక నగదు మంజూరులో భాగంగా జిల్లాలో వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని సుమారు 12 ,218 మంది లబ్ధిదారులకు రూ. 6,06,26,208 నగదును ముఖ్యమంత్రి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సాంకేతిక కారణాలతో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులను ఏడాదికి రెండుసార్లు గుర్తించి, సచివాలయాల ద్వారా ఆరు దశల నిర్ధారణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి సాంబశివారెడ్డి, హ్యాండ్లూమ్స్ ఏడి ఆనంద కుమార్, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయంలో బంగారు కాసుల దండ మాయం..

### 82 గ్రాముల బంగారు దండ మాయం..

### విచారణ చేపడుతున్న అధికారులు..



**సంగం.మేజర్ న్యూస్.**సంగం మండలం వంగల్లు గ్రామంలోని భీమేశ్వర స్వామి ఆలయానికి చెందిన 82 గ్రాముల పురాతన బంగారు కాసుల దండ మాయమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం అధికారులు విచారణ చేపట్టారు.త్వరలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆలయ ఈఓ వర ప్రసాద్ బ్యాంకు లాకర్ తెరిచి నగలు చూడగా అందులో 82 గ్రాముల బంగారు కాసుల దండ కనిపించకపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఈవో వరప్రసాద్ ఆలయ చైర్మన్ రఘురామయ్య దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే ఆలయ చైర్మన్ రఘురామయ్య దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ చైతన్య ఆలయంలో విచారణ చేపట్టారు. ఆలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి.. ఆలయ ఈఓ లను విచారణ చేశారు. విచారణ అనంతరం రిపోర్టును పై అధికారులకు సమర్పిస్తామని ఇన్స్పెక్టర్ చైతన్య తెలిపారు.

## మూడు వేలు పింఛన్ ...మాట నిలుపుకున్న సి ఎం జగన్-గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు



**కోట,మేజర్ న్యూస్** అవ్వ, తాతలకు 3000 వేలు పింఛ ను పెంచుతామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు పేర్కొన్నారు. స్థానిక ఎం పి డి ఓ సమావేశ మందిరంలో శుక్ర వారం కోట మండలంలో కొత్తగా మంజూరైన పింఛను కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రచారంలో ముఖ్య మంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి విడతలు వారీగా పింఛను మొత్తాన్ని 3000 వేలుకు పెంచారని తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ పించన్లు, ఎక్కువ మందికి ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. చంద్రబాబు పాలనలో అవ్వ తాతలు పింఛన్లు తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడేవారని ..ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు ఏమీ లేకుండా వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే పేరుతో ఇంటింటికి తిరుగుతున్నారని చంద్రబాబుకే షూరిటీ లేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చడమే వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని25లక్షలకుపెంచారన్నారుఅనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవాని, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్,జే సి ఎస్ కన్వీనర్ మొబీన్ భాష, వైసీపీ నాయకులు గురు స్వామి,నరమాల రమణయ్య, ఉలవకాయల ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ కనుపూరు జగదీష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవీంద్ర,పంచాయితీ సెక్రటరీలు శ్రీనివాసులు, అల్లా బక్షు ,సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వమే రజక కులస్తులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలి : గంజాం రాఘవేంద్ర



**కొండాపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వమే రజక కులస్తులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరి శ్వాస తీసుకోలేని పరిస్థితి లో నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నెల్లూరు జిల్లా , ఆత్మకూరు నియోజకవర్గం , మర్రిపాడు మండలం రజక కుటుంభానికి కి చెందిన కన్నెలురి కొండమ్మ ని పరామర్శించి , ఆమె కుటుంబానికి పది వేల ( 10000 ) రూపాయలు ఆర్థిక సహాయం చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర.ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రజకులు సామాజిక సేవలో భాగంగా తమ వృత్తిని నిర్వర్తిస్తూ అనేక ఇబ్బందులు పడుతూ అనారోగ్యాల పాలై వైద్య ఖర్చులకు కూడా లేనివిధంగా రజకుల ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రజక కుటుంబాలని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని వారికి ఉచితంగా విద్య వైద్య సదుపాయాలు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ బీసీలు కార్యదర్శి గంధం అంకయ్య , నెల్లూరు టీడీపీ రజక సాధికార మెంబర్ వల్లూరు శ్రీనివాసులు , రజక నాయకుడు పొట్లదుర్తి బుజ్జయ్యా , వంగపాటి మాల్యాద్రి , కావలి మాల్యాద్రి తదితర రజక నాయకులు

# దేశంలోనే రూ. 3000లు ఫించన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ -కొండ్రెడ్డి



### ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం జగనన్న - రంగారెడ్డి

### ఎంపీ ఆదాల సూచనలతో 2వ డివిజన్ లో రూ.3వేలు ఫించన్ పంపిణీ

### రూరల్ లో ఎంపీ ఆదాలను భారీ మెజారిటీతో గెలిపించండి

### ఆదాలకు ఓటు...రూరల్ అభివృద్ధికి చోటు

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....**భారతదేశ చరిత్రలో ఎన్నికల సమయంలో వచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజారంజక పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రశంసించారు. ఇప్పటివరకు దేశ రాజకీయ చరిత్రలో 3000 రూపాయలు పింఛన్లను ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు అభినందించాలని విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ గుడపల్లిపాడు గ్రామంలోని 3వ సచివాలయంలో మూడు వేలకు పెరిగిన పింఛన్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనలు మేరకు లబ్ధిదారులకు 2వ డివిజన్ కార్పొరేటర్ రామ్మోహన్ యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి,1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజు గౌడ్ తదితరులతో కలసి అందించారు. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి స్థానిక ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను పూర్తి స్థాయిలో నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగనన్నను ప్రతి ఒక్కరు వారి గుండెల్లో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందించాలని కోరారు. అదేవిదంగా రూరల్ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ సమయంలో నియోజకవర్గం లో వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి ప్రదాత నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో మనస్ఫూర్తిగా మద్దత్తు ఇచ్చి రూరల్ లో మరింత అభివృద్ధిని పెంచే విధంగా సహకరించాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా పెరిగిన 3000 రూపాయల పింఛన్ను లబ్ధిదారులకు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, ఏసునాయుడు, ఓ మురళి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి పర్వతరెడ్డికి మేరుగ పరామర్శ



**గూడూరు, మేజర్‌న్యూస్** నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రేగడిచెలిక సమీపంలో గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ మేరుగ మురళీధర్ పరామర్శించారు. శనివారం మద్యాహ్నం నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించారు. ఈ ప్రమాదంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మేరుగ మురళీధర్, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కొంతసేపు మాట్లాడారు. ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును అక్కడివారిని అడిగి తెలుసుకున్నారు. చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి రోడ్డు ప్రమాదం జరుగడం బాధాకరమన్నారు. భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ మురళీధర్, వినోద్ రెడ్డి వెంట చిల్లకూరు మండల వైసీపీ కన్వీనర్ యద్దల మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

**CHANGE OF NAME**

I, BAFNA PRITHI KUMARI W/o JAYANTHILAL BAFNA (Old Name) Bearing Passport No. K9087688 resident of D.No. 14-336, Mangali Street, Achari Street, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as PREETI DEVI BAFNA W/o JAYANTHILAL BAFNA (New Name).

## స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**ఆత్మకూరు పట్టణం లోని పలు స్కానింగ్ కేంద్రాలను శుక్రవారం సంబంధిత శాఖకు చెందిన అధికారులు తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. స్థానిక బి ఎస్ ఆర్, కె. కె. ఆర్, అభిరామ్ హాస్పిటల్స్,జిల్లా ప్రభుత్వ వైద్యశాల, ఎస్ వి ప్రజా వైద్యశాల, నిత్య డయాగ్నోటిక్ సెంటర్, క్లీన్ స్కాన్ సెంటర్ లలోని స్కానింగ్ కేంద్రాలను డి సి పి ఎన్ డి టి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డి. ఇ. ఎం. వో డాక్టర్ బి. శ్రీనివాస రావు, డిప్యూటీ డి ఇ ఎం వో కె. కనకరత్నం లు తనిఖీ చేశారు. అన్ని రికార్ధులను, స్కాన్ యంత్రాలను వారు పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే పి సి అండ్ పి ఎన్ డి టి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ధరల పట్టిక, ప్రచార బోర్డులు, పి ఎస్ అండ్ పి ఎన్ డి టి యాక్ట్ పుస్తకం తప్పకుండా ఏర్పాటు చేయాలని ఆయా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ప్రతి నెలా గర్భిణీల వివరాలను ఫారం ఎఫ్ లో సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని, ఆ రికార్డులను రెండేళ్లు భద్రపరచాలని వారు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అభిరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ కో ఎం డి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దీప్తి మేకపాటి, అన్ని హాస్పెటల్స్ వైద్యులు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, డి ఇ ఎం వో సిబ్బంది షేక్ సలాం పాల్గొన్నారు.

## "గూటూరు" ఇంట వివాహసందడి

## రిసెప్షన్‌కు అతిరధమహారధుల హాజరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం కరటంపాడులో తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబావిద్యుల్లత దంపతుల కుమార్తె మౌనిక వివాహమహోత్సవంలో భాగంగా గురువారం రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించగా ఆ ఇంట్లోనే కాకుండా గ్రామంలో వివాహసందడి నెలకొంది. అతిరధమహారధులు , టిడిపి, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, గూటూరు అభిమానులు, బంధుమిత్రులు అధికంగా హాజరుకాగా గ్రామంలో కోలాహలంగా రిసెప్షన్ కార్యక్రమం సాగింది. కన్నబాబావిద్యుల్లత దంపతుల కుమార్తె మౌనికాసాయిజగన్నాథ్‌ల వివాహం డిసెంబర్31వతేదీన హైదరాబాదులో రంగరంగవైభవంగా నిర్వహించగా అతిరధమహారధులు హాజరయ్యారు. మౌనికాసాయిజగన్నాథ్‌ల రిసెప్షన్ కార్యక్రమాన్ని కరటంపాడులోని వేమలన రామచంద్రనాయుడు కళ్యాణమండపంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి జాతీయప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, టిడిపి నాయకుడు పనబాక కృష్ణయ్య, రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా లోని ప్రముఖ తెలుగుదేశం నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, మాలెపాటి సుబ్బానాయుడు, పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,ఇంకా పలువురు టిడిపి, ఇతరపార్టీల నాయకులు, ఆత్మకూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు దావా పెంచలరావు, గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, పులిమి శైలజారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, రాపూరు సుందరరామిరెడ్డి, సద్దారవీంద్రారెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, అబ్బూరు రమేష్‌నాయుడు, శ్రీనివాసయాదవ్, వేలూరు కేశవచౌదరి, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గూటూరు అభిమానులు, బంధుమిత్రులు తదితరులు అత్యధికంగా హాజరై వధూవరులు మౌనికాసాయిజగన్నాథ్‌లను ఆశీర్వదించి కన్నబాబావిద్యుల్లత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలి





### -కక్షసాధింపు విడనాడాలి

### -ఎమ్మెల్యే మేకపాటికి వినతిపత్రం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, అంగన్‌వాడీలపట్ల కక్షసాధింపు విడనాడాలని అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ డిమాండ్ చేశారు.అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు శుక్రవారానికి 25వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. కాగా శుక్రవారం ఇదేమార్గంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కారుకు అడ్డంగా వారంతా వెళ్ళి వినతిపత్రం అందజేసి తమ న్యాయమైన కోర్కెలు, సమస్యలు గురించి వివరించారు.
అంగన్‌వాడీవర్కర్స్‌అండ్‌హెల్పర్‌ఎసయూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో వారు వినతిపత్రం అంద.ఏశారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము 25రోజులుగా నిరవధికసమ్మె చేస్తున్నామని, ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని యూనియన్ కార్యదర్శి రాధ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని కోరారు. తాను తప్పకుండా సిఎం దృష్టికి తీసుకెళతానని, ఆయన తప్పకుండా సానుకూలంగా చర్యలు తీసుకుంటారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు రోజుకొకతరహాలో వినూత్నతరహా నిరసనలు సాగిస్తున్నారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తిస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు..అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, తదిరులు ప్రసంగించారు. నిరవధికసమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , కనీసవేతనాలివ్వాలని పదేపదే అంగన్‌వాడీలు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



### -11వరోజు

## పొర్లుదండాలతో నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిూస్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయమైన కోర్కెల సాధనకోసం చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 11వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట వారు నిరసన కార్యక్రమం సాగిస్తున్నారు.ఈసందర్భంగా ,సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, మున్సిల్‌కార్మికసంఘ కార్యదర్శి జి.నాగేంద్ర తదితరులు ప్రసంగించారు. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ కూడా అమలుకునోచుకోలేదని వారు విమర్శించారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని పేర్కొన్నారు. నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనాస్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని, కనీసవేతనాలు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయములో ముగిసిన ఇంటర్ జోనల్ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వేదికగా రోండు రోజులుల పాటు నిర్వహించిన ఇంటర్ జోనల్ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. నెల్లూరుకు చెందిన కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల మొదటి బహుమతి అందుకొగ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాల, కావలి రోండో స్థానంలో నిలిచింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య. జీ. యమ్. సుందరవల్లి బహుమతులను అందజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య. పి. రామ చంద్రా రెడ్డి , ప్రిన్సిపాల్ ఆచార్య. విజయ ఆనంద్ కుమార్ బాబు , స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ డా. కె. సునీత , టోర్నమెంట్ పరిశీలకులు డా. పి. ప్రసాద్ రెడ్డి , కార్యనిర్వహణ కార్యదర్శి డా. ఏ. ప్రవీణ్ కుమార్, శ్ రవీంద్రమ్మ ఈ పోటీల నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ఈ కార్యక్రమములో పాలుగొన్నారు.

## విజయవంతంగా బి టీ ఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలో రెండవ రోజు విజయవంతంగా %ఝ% సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు .రాష్ట్ర కార్యదర్శి ఊట్ల రఘు ఆధ్వర్యంలో నావూరు, అయ్యగారి పాలెం, అమ్మగారి పాలెం, తాటిపర్తి, తదితర పాఠశాల సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ%దీూా% నెల్లూరు జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ ఉన్నందువలన ఉపాధ్యాయులందరూ %దీూా% ను ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ సెక్రటరీ టీవీ కృష్ణయ్య ,ఓపిఎస్ సాధన కన్వీనర్ షేక్ ఖాజా రహమతుల్లా ,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మల కృష్ణయ్య , పొదలకూరు మండల గౌరవాధ్యక్షులు షేక్ గౌస్ బాషా ,అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు హజరత్తయ్య,కలువాయి శీనయ్య , పొదలకూరు మండల సభ్యులు బ్రహ్మయ్య , మహేంద్ర కుమార్ ,గంగాధర్ , మోహన్ మురళి ,వెంకట రమణయ్య పాల్గొన్నారు. సాదరంగా ఆహ్వానించిన పొదలకూరు మండలం ఉపాధ్యాయులకు %దీూా% పక్షాన ప్రత్యేక జై భీమ్ ధన్యవాదాలు.

# సూర్య కథనానికి స్పందన



**రహదారి మరమ్మతులకు ఎట్టకేలకు శ్రీకారం**

**గూడూరు, మేజర్న్యూస్** మిచౌంగ్ తుఫాన్ సమయంలో వరదలకు కొట్టుకు పోయిన రహదారి మరమ్మతులకు ఆర్అండ్బి అధికారులు చర్యలు చేపట్టారు. డివిజన్ పరిధిలోని గూడూరు-తూపిలిపాళెం రహదారిలో భాగంగా పల్లమాల కొత్తపాళెం గ్రామాల మద్య ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతినింది. దాదాపు 30 మీటర్ల రహదారి వరదలో కొట్టుకు పోయింది. దీంతో పది గ్రామాల ప్రజలు కోట మార్గం వైపు రాక పోకలు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై సూర్య పత్రికలో "రహదారుల మర్మతుల్లో ఆర్అండ్బి నిర్లక్ష్యం" పేరుతో ప్రత్యేక కథనం ఇవ్వడం జిరగింది. దీనిపై స్పందించిని అధికారులు రహదారుల మరమ్మతులకు వర వేగంగా చర్యలు తీసుకున్నారు. దెబ్బతిన్న రహదారుల వివరాలు నమోదు నష్టం అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారుల నుంచి అనుమతులు పొందినట్లు తెలిపారు. పనులు మంజూరు అయిన వెంటనే మరమ్మతుల పనులు ప్రారంభించడం విశేషం. రహదారి మర్మతులు ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మాట ప్రకారం పింఛన్లు సొమ్ములు పెంచాం.



**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి .**

**ముత్తుకూరు, జనవరి 5 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం పింఛన్ సొమ్ములు పెంచారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైయస్సార్ పించను కానుక కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములు మంత్రి పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, వైకాపా సర్పంచ్లు ఆలపాక శ్రీనివాసులు, లక్ష్మి, దువ్వూరు హారిక రెడ్డి, కష్ట పట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కాకాణి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ఘన విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు . ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై రాష్ట్ర మంత్రి కాకాణిరాజకీయంగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్ లు మృతి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీ డీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్ లు మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తూరు వద్ద చోటు చేసుకుంది.స్థానికులు సమాచారం మేరకు సమాచారం అందుకున్న ఎస్సై కుర్రాల శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.ఎస్సై తెలిపిన వివరాలు మేరకు చతీస్ గడ్ రాష్ట్రము లోని గుప్తా ట్రావెల్స్ డబల్ డకర్ బస్సు జగదల్ పూర్ నుండి తిరుపతి వెళ్తున్న క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల ప్రాంతంలో వేలూరు నుండి నెల్లూరు వెళ్తున్న కంకర్ లోడ్ లారీ ని ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో గుప్తా ట్రావెల్స్ బస్సు డ్రైవర్ దినేష్ ప్రతాప్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు.లారీ బస్సు రెండు క్యాబిన్ లు ఒకదానిలో ఒకటి చొచ్చుకొని ఉండడంతో క్రేన్ ల సహాయంతో బయటకు తీయగా అప్పటికే లారీ డ్రైవర్ ఇలగవరన్ కాలు విరిగిపోయింది.చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స తీసుకుంటున్న సమయంలో అతను చనిపోయాడు.ఈ సందర్భంగా రెండు మృతదేహాలను పోస్ట్ మర్టం అనంతరం వాళ్ళ కుంటుంబ సభ్యులకు అందిస్తామన్నారు. ఈ మేరకు ఎస్సై కె శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అవ్వా తాతలకు ముందుగా సంక్రాతి పండగ

### మండల పరిషత్ కార్యాలయంలో వైయసస్సార్ పెన్షన్ కానుక

### ముఖ్య అతిధులుగా పాల్గొన్న కిలివేటి కామిరెడ్డి

### పెద్దఎత్తున్న పాల్గొన్న నాయకులు పింఛన్ దారులు

### బాబు పవన్ పై కామిరెడ్డి ఫైర్

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**అవ్వా తాతలకు ముందుగానే సంక్రాతి పండగ వచ్చిందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాట తప్పకుండ 3000 రూపాయల పింఛన్ ను ఇస్తున్న సందర్భంగా వైస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంను మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నారని తెలిపారు. అవ్వా తాతలకు వితంతువులకు 3000 రూపాయల పించన్ ను విడతల వారీగా పెంచుకుంటూ పోయి నేడు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని వారు కొనియాడారు. గత ప్రభుత్వంలో ఎప్పుడు లేని విధంగా నేడు వాలంటీర్స్ ద్వారా తలుపుతట్టి నేరుగా పింఛన్ ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ అవినీతి కి తావు లేకుండా కులం గాని మతం గాని లేకుండా లబ్దిదారులకు అన్ని పథకాలు ఇస్తున్నారని తెలిపారు.ఏ ప్రభుత్వంలో లేని పథకాలను నేటి ప్రభుత్వంలో సియం జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టో లో చెప్పిన విధంగా 99 శాతం చేసారని వారు తెలిపారు.రాష్ట్రములోని అన్ని వర్గాల ప్రజలను చిన్న పిల్లల దగ్గర నుండి పెద్ద పెద్ద ముసలి వాళ్ళ వరకు అందరిని పథకాల రూపంలో ఆదుకున్న ఘనత సియం జగన్ మోహన్ రెడ్డి కె దక్కిందన్నారు.రాష్ట్రములోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయలు చుట్టూ తిరగకుండా గ్రామ పరిధిలో సచివాలయలు ఏర్పాటు చేసారాని ప్రజలకు మేలు చేసారని వారు పేర్కొన్నారు.ఇలాంటి సంక్షేమం రాష్ట్రములో జరుగుతుంటే ఇతర పార్టీ నాయకులు చూసి ఓర్వలేక నేడు తప్పడు ప్రచారం చేయడం సరికాదని తెలిపారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసేదానికి మహాశక్తి ద్వారా ఆరు పథకాల తీసుకొని రావడం జరిగిందని ఇలాంటి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మకూడదని తెలిపారు. చంద్రబాబు నాయుడు గతంలో ముఖ్యమంత్రి ఐతే బాబు వస్తే జాబ్ వస్తుందని



చెప్పి గతంలో ఒక్క ప్రభుత్వ జాబ్ కూడ ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబుదని వారు మండిపడ్డారు.ఇప్పుడు రాష్ట్రములో తోడేల్లాంటి చంద్రబాబు పవన్ ఏకమై సింహం లాంటి జగన్ ను రానున్న ఎన్నికల్లో ఓడించేదానికి చూస్తున్నారని ఇది ఎప్పటికి జరగదని వారు తెలిపారు. ఇలాంటి సంక్షేమం రాష్ట్రములోని ప్రజలకు మరింత కావాలి అంటే మరోమారు రానున్న ఎన్నికల్లో సియం జగన్ మెహన్ రెడ్డి ని 2024లో ముఖ్యమంత్రి ని చేసుకోవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలిపారు. అనంతరం పింఛన్ లబ్దిదారులకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా పింఛన్ నగదు ను అందించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,జేసీస్ కన్వీనర్ కరుణం రఘు నాయుడు,వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు మాతయ్య,ప్రధాన కార్యదర్శి మట్టిపాటి చెంగయ్య, నాయకులు పివి రమణా రెడ్డి, లింగం నాయుడు, అట్ల కృష్ణయ్య,మురళి ఎల్లు మెహన్, బండి బాలాజీ,సాగి జితేంద్ర, అశోక్, వీరకుమార్, ఎంపిటిసి సభ్యులు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి క్లస్టరు పరిధిలో పనిచేసే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగుపై పూర్తిస్థాయిలో అవగాహనకల్పించి ప్రోత్సహించాలని ప్రకృతి వ్యవసాయ డీఆర్పీ మునిరత్నం పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో క్షేత్రస్థాయి సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయగిరి క్లస్టరు పరిధిలో ఉదయగిరి,వరికుంటపాడు,దుత్తలూరు, మర్రిపాడు, సీతారాంపురం మండలాలు వున్నాయ న్నారు. ఇప్పటివరకు క్లస్టరు పరిధిలో20ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయంద్వారా పంటలు సాగుచేస్తు న్నారన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 1000ఎకరాల్లో సాగుచేయించాలని లక్ష్యమన్నారు. లక్ష్యాన్ని సిదించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎక్కుమంది రైతు లు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైన ర్అశీర్వాదం, మండల యాంకర్ వెంకటలక్ష్మమ్మ, చందు తదితరులు పాల్గొన్నారు.

# 19వ డివిజన్లో పెరిగిన పింఛన్లను పంపిణీ చేసిన కొండ్రెడ్డి

## ఎంపీ ఆదాల సూచనల మేరకు

## కార్యక్రమం నిర్వహణ



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 19వ మున్సిపల్ కార్పొరేటర్ డివిజన్లో శుక్రవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు, ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి సూచనలతో 2024 జనవరి 3 వేలకు పెరిగిన పింఛన్లను డివిజన్ ఇన్చార్జి పచ్చా రవితో కలిసి లబ్ధిదారులకు అందించారు. 19వ డివిజన్లోని రామలింగాపురం 1వ సచివాలయంలో పెరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైఎస్ఆర్ సీపీ నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, కామేశ్వరమ్మ, శ్రీదేవమ్మ, సుకుమార్ రెడ్డి, విజయలక్ష్మి, గడ్డం కృష్ణ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


# 19వ డివిజన్లో పెరిగిన పింఛన్లను పంపిణీ చేసిన కొండ్రెడ్డి

## ఎంపీ ఆదాల సూచనల మేరకు

## కార్యక్రమం నిర్వహణ





**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 19వ మున్సిపల్ కార్పొరేటర్ డివిజన్లో శుక్రవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు, ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి సూచనలతో 2024 జనవరి 3 వేలకు పెరిగిన పింఛన్లను డివిజన్ ఇన్చార్జి పచ్చా రవితో కలిసి లబ్ధిదారులకు అందించారు. 19వ డివిజన్లోని రామలింగాపురం 1వ సచివాలయంలో పెరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైఎస్ఆర్ సీపీ నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, కామేశ్వరమ్మ, శ్రీదేవమ్మ, సుకుమార్ రెడ్డి, విజయలక్ష్మి, గడ్డం కృష్ణ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


# 010 పద్దు కింద జీతాలు చెల్లించాలి - అప్పన ఏడుకొండలు

**సీతారామపురం మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని నెల్లూరు జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సీతారామపురం ఆదర్శ పాఠశాలలో సాయంత్రం నిర్వహించిన సీతారాంపురం మండల ఎస్టియు సంఘానికి నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి బి విజయ్, ఆర్థిక కార్యదర్శి వి వెంకటనారాయణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించారని, రెగ్యులర్ ప్రాతిపదికనే ఉపాధ్యాయుల నియామకం జరిగిందని ఆయన అన్నారు. కానీ నేటికీ 0 10 పద్దు కింద జీతాలు మంజూరు చేయకపోవడం వల్ల జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు పొందే ఏపీజిఎల్ఐ , జీ ఐ ఎస్, ఈ హెచ్ ఎస్ లాంటి ఎన్నో సదుపాయాలను కోల్పోతున్నామని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. కావున తక్షణమే 010 పద్ధతి ద్వారా జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహమాన్, ఎస్టియు జిల్లా కౌన్సిలర్ టి రాజేష్ , పి శ్రీనివాసులు, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులకు నోటీసులు జారీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో తెలుగుదేశం పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని నోటీసులు జారీ చేసినట్లు కావలి డీఎస్సీ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతనెల 29న ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకొందన్నారు. ఆ మర్షణకు సంబంధించి ఉన్నెమొదల గురవయ్య తనపై దాడి చేసి కులం పేరుతో దూపించారని పిర్యాదు చేయడంతో మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, ముజే లక్ష్మీనారాయణ, జాపర్సాల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆ కేసుకు సంబంధించి వారిని అదుపులోకి తీసుకొని నోటీసులు జారీ చేశామన్నారు. కేసుపై విచారణ చేపడుతున్నామని, త్వరలో ఛార్జిషీట్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెల్పుల గిరిబాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీలను

## విజయవంతం చేయాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరిలో ఈనెల 10వతేది నుండి 23వ తేదివరకు మండల స్థాయిలో నిర్వహించే ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీ లనుప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎంపీడీవో డి. ఈశ్వరమ్మ పేర్కొ న్నారు. ఆమె శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో జరిగిన క్రీడాపోటిల్లో విజేలతైన క్రీడాకారులు మండలస్థాయి పోటీల్లో పాల్గొంటా రన్నారు. క్రీడాపోటీలను ప్రోత్సహించాలన్నారు. ఈనెల 19వతేదిన విజయవాడలోని స్వరాజ్ క్రీడా మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని కార్య క్రమానికి వెళ్లదలచిన ఔత్సాహికులు తమపేర్లను ముందుగా సచివాలయాల్లో నమోదు చేసుకో వాలన్నారు. అలాగే ఈనెల 11వ తేదిన నెల్లూరు డికెడబ్ల్యుకళశాలలో డాక్టర్. బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం అనే అంశంపై 12-15,16-18వయస్సుల విభాగాల్లో తెలుగు, ఆంగ్ల మీడియంలలో జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు. పోటిలో విజేతలైనవారికి ప్రైజనీ రూలక్ష పంపిణీ చేస్తారన్నారు. రిజిస్ట్రన్ ఆవరంలేదనిబ ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చన్నారు.

## ఆయుష్మాన్ భారత్

## సర్వే వేగవంతం చేయాలి

**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండలంలోని వెంగళరావునగర్ గ్రామ సచివాలయ పరిధిలోని వలంటీర్లు ఆయుష్మాన్ భారత్ సర్వేసు వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని పచాయితీ కార్యదర్శి గాజులపల్లి. అమర్ నాద్ రెడ్డి పేర్కొన్నారు. వలంటీర్లు సర్వేపై శ్రద్ధకనపరాచలన్నారు. ఈనెల10నుండి మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు జరుతున్నందునవలంటీర్లు, సచివాలయ సిబ్బంది క్రీడా జట్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. వలంటీర్లు వారంలో మూడురోజులు బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి సంబందించి బ్రోచ ర్లను వలంటీర్లు వారి పరిదిలోని లబ్దిదారులకు అందించి వేలిముద్రను తీసుకోవాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈసమావేశంలో సచివాలయ కార్యదర్శి హీనాతది తరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆరోగ్యవరం జగనన్న సురక్ష కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్వామా పిడి వెంకట్రావు హాజరయ్యారు ఆయనతోపాటు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య ఎంపీడీవో ఎం రాజేష్ బాబు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసన్ రెడ్డి హాజరయ్యారుశ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్ రొడ్డ వెంగమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు జగన్ అన్న సురక్ష కార్యక్రమం అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం పేదల పాలిట ఆరోగ్యవరంగానూ రూపుదిద్దు ఉందని అన్నారు అదేవిధంగా సచివాలయ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేయించడం టోకెన్లు ఇవ్వడం తద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రజలకు సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించేందుకు అవకాశం కలిగిందన్నారు ఈ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగపరుచుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారు ఈ కార్యక్రమంలో తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటుగా రావిపాడు సర్పంచ్ కొండపల్లి లక్ష్మమ్మ గవ్వల మల్లికార్జున రోడ్డ కొండయ్య పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీరామ్ మండల వైసీపీ కన్వీనర్ జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి మహిళా కన్వీనర్ ధనాల సాయిరత్నం వైద్య అధికారులు డాక్టర్ మురళీధర్ హుస్నా నవాజ్ పవన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ షకీలా మహిళా పోలీస్లు మరియు రావిపాడు ఊటుకూరు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులకు బాలామృతం అందజేత



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయితీ పరిధిలో నాలుగవ సచివాలయాన్ని శుక్రవారం తాసిల్దార్ చొప్ప రవీంద్రబాబు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు సందర్శించి సచివాలయం పరిధిలో వారు అందించే సేవలను గురించి ఆరా తీశారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సేవలు అన్నింటిని సకాలంలో సక్రమంగా అందజేయాలని సూచించారు అనంతరం సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో సందర్శించి బాలింతలకు గర్భవతులకు అందించాల్సిన టేక్ హెూం రేషన్ బాలామృతం పంపిణీ పై సచివాలయ మహిళా పోలీసులను అడిగి తెలుసుకున్నారు తదుపరి కోకా వారి పాలెం గ్రామంలో ఓట్ల వెరిఫికేషన్ ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సిరాజ్ తదితరులున్నారు

# వ్యాపారస్తులకు అండగా జనసేన



### - జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:** జనసేన పార్టీ వ్యాపారస్తులకు అండగా ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మన క్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని కాపు వీధిలో ఆయన జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి దుకాణం వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను సూచించే కరపత్రం ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో కాపు వీధి పేరుకే ప్రసిద్ధి చెందిందని, అక్కడ సమస్యలు మాత్రం తిష్ట వేసుకొని ఉన్నాయని అన్నారు. రోడ్ల వెంబడి ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోయిందన్నారు. కాలువల్లో మురుగు తీసిన పాపాన కనిపించడం లేదని ఆరోపించారు. పలుచోట్ల సైడ్ కాలువల నుంచి దుర్వాసన వెదజల్లుతుందని విమర్శించారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని అంగన్వాడీలు ధర్నా చేస్తుంటే ప్రభుత్వం వాటిని పరిష్కరించకుండా కాలయాపన చేయటం సిగ్గుచేటు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కష్టపడి పని చేస్తుంటే కనీసం వారికి జీతాలు పెంచాలనే ఆలోచన కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని ఆయన కో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



### కావలి ఉప విద్యాధికారి పసుపులేటి రఘురామయ్య

అనంతసాగరం (మేజర్ న్యూస్) పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఉన్నది రెండు నెలల కాల వ్యవదే అని అంకితభావంతో బోధన పక్కా పర్యవేక్షణ సాగించి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని కావలి ఉప విద్యాధికారి పసుపులేటి రఘురామయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహణలో భాగంగా ఆయన విచ్చేశారు. క్రమంలో సోమశిల లోని గిరిజన గురుకుల పాఠశాలను, ఉన్నత పాఠశాలను, ఉప్పలపాడు, జంగాల కాలనీ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఇంతవరకు విద్యా బోధన సాగించిన తీరుకంటే మరింతగా పదవ తరగతి విద్యార్థుల అభ్యసన పై సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ కనబరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. బైజుస్ యాప్ వినియోగాన్ని,%×ఖీ% వినియోగాన్ని పెంచి విద్యార్థులలో మంచి సామర్థ్యాలు రాబట్టాలని కోరారు. ఈనెల 8వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జన్ బాగ్ దారి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. 11న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు విద్యార్థులు పాల్గొనడం ద్వారా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి కింద లక్ష రూపాయలు, 75000, 50,000 బహుమతులు అందుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో %వీజూ% 1 ఎం. బాలకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులు మార్చి 31లోపు నూరుశాతం పన్నులు వసూలు చేయాలని ఈవోపీఆర్డీ ఎన్.మల్లిఖార్జున శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటిపన్నులు చెల్లిం చేవారు ఫోన్పే,ఆన్లైన్,స్కాన్ ద్వారా నగదుచెల్లిం చాల్సివుందన్నారు. మండలం లోని తిరుమలాపురం, ఆర్లపడియ, క్రిష్ణంపల్లి, శకునాలపల్లెలో రీసర్వే జరుగుతుందని గృహాల యజమానులు సర్వే సిబ్బందికి సహకరించాలన్నారు. సర్వేఅనంతరం లబ్దిదారులకుస్వమిత్వ పథకం ద్వారా ఆస్తిహక్కు పత్రం అందించడం జరుగుతుందన్నారు. కార్యదర్శులు పారిశుధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం..



**సంగం. మేజర్ న్యూస్.**సంగం మండలం సిద్ధీపురం సమీపంలో పెట్రోల్ బంకు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది.స%శీ%గం వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారు బుచ్చివైపు నుండి సంగం వైపు వస్తున్న బైకును ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అవ్వడంతో వెంటనే 108 వాహనం ద్వారా బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

## మున్సిపల్ కార్మికుల పోరాటం ఉధృతం - సిఐటియు



**గూడూరు, మేజర్ న్యూస్** ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు గూడూరులో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మె ఉధృతం చేశారు. 11వ రోజు సమ్మె శిబిరంలోనే కార్మికులందరూ "పొర్లు దండాలతో" నిరసన తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ సి.ఎం. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు వెనక్కు తగ్గేదే లేదని డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ నాయకులు మంత్రుల బృందంతో జరిపిన చర్చలు విఫలం కావడం చాలా బాధాకరమైన దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ లను తీర్చాల్సింది పోయి, చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని. వారు ఆగ్రహ%శీ% వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపీనాథ్, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, గూడూరు పట్టణం సి.ఐ.టి.యు. అధ్యక్షులు బి.వి.రమణయ్య, మున్సిపల్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బి.రమేష్,దారా.కోటేశ్వరావు, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి. ప్రభావతి, బి.పెంచలమ్మ, శ్రీ లక్ష్మీ, వరలక్ష్మి ,మణమ్మ, పెంచల ప్రసాద్, (పి పి), మురళి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదే లే అంటున్న మున్సిపల్ కార్మికులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోమున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 1%శ్రీ%వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని పాదయాత్రలో చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం దాటిన ఇంతవరకు ఆ హామీ ని నెరవేర్చలేదని తెలిపారు. మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని గత 11 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించక పోగా ప్రైవేట్ కార్మికులను తీసికొచ్చి పనులు చేపించడం, వారిని అడ్డుకున్న కార్మికులు సీఐటీయూ నాయకులను అరెస్టులు కేసులు మోపడం చాలా దుర్మార్గమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో తురక సీనయ్య బిడదల మహేష్, క్రాంతి, బాబు, రమేష్, షానువాజ్ మహిళా నాయకులు చిన్నమ్మ రాజేశ్వరి అనిత తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** నెల్లూరులోని అనిల్ గార్డెన్ నందు శుక్రవారం జరిగినటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్న కుమారుడు రాకేష్ వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ అతిరథ మహారధులతో కలిసి పాల్గొన్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు వారి సోదరులు మాలేపాటి రవీంద్రనాయుడు ఈ సందర్భంగా నవ వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** బీద వివాహ వేడుకలు ప్రముఖులతో కలిసి ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి ప్రముఖులతో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్ లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్న కుమారుడు రాకేష్ వివాహ వేడుకలలో లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# మేనకూరు అభివృద్దే మా అజెండా ప్రజా సేవే ధ్యేయం

### సెజ్ రాకతో నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

### వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** మేనకూరు అభివృద్దే అజెండాగా చేసుకొని ప్రజాసేవ ధ్యేయంగా పని చేస్తున్నట్లు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా. సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఓ ప్రతినిధి తో మాట్లాడుతూ మేనకూరు సెజ్ లో రాజకీయ ఒత్తిళ్ళు,స్థానికుల సమస్యలు లేకపోవడం వల్ల పరిశ్రమల స్థాపించేందుకు దేశ,విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు సెజ్ లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. సెజ్ లోని పరిశ్రమల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మేనకూరు పరిశ్రమలో సుమారు 30 పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని అన్నారు.దీనితో వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగాయని తెలియజేశారు. సెజ్ లో క్రొత్తగా సెంచరీ ప్లైవుడ్ , మురుగప్ప ఫార్మా కంపెనీ,ఆదిత్య బిర్లా గ్రూప్, హెల్ల ఇన్ఫ్రా మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పైప్స్, ప్లైవుడ్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని అన్నారు.ఈ పరిశ్రమల్లో సైతం ఉద్యోగ నియామకాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఉంటుందన్నారు. మేనకూరు సెజ్ లో పరిశ్రమల



ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. మేనకూరు సెజ్ లో అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు ఏర్పాటు కావడంతో నాయుడుపేట, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి వెంకటగిరి,గూడూరు, ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలిగాయన్నారు. మేనకూరు సెజ్ లోని పరిశ్రమల్లో స్థానికులతో పాటు తాము ఎలాంటి జోక్యం చేసుకోవడం లేదన్నారు. దీనితో ప్రశాంత వాతావరణంలో పరిశ్రమలు నడుస్తున్నాయని తెలియజేశారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదు... ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడు స్థిరస్థాయిగా గుర్తుండిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

### మీ పిల్లల్లో టాలెంట్ ఉందా? వెంటనే వీడియో తీసి పోస్ట్ చేయండి.. జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం!




**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోంది.జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions.Zee5.com లో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 dramajuniorsseason7@gmail.com $5 కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలి.

### మున్సిపల్ ఆఫీసులో ఈవీఎంలపై అవగాహన నిర్వహించిన. ఆర్డిఓ సీనా నాయక్



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ ఆఫీసులో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది కి మరియు ఓటర్ల అన్ని పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బిఎల్ఓ లను ఉద్దేశించి ఈవీఎం లపై అవగాహన కల్పించారు. తీసుకువచ్చి వాటిలో ఉండే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా సిబ్బందికి వివరించి ఆర్డిఓ సీనా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలదంకి ఎంపీడీవో శ్రీధర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.